## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, పిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386 85220 22029**

**Land Line No : 08517 224194**



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక






కర్నూలు సంపుటి : 04 సంచిక : 10 మంగళవారం, 23-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00


# సెప్టెంబర్ 17 లోగా చక్కెర పరిశ్రమమును పునరుద్ధరిస్తాం

**పసుపు బోర్డు ఏర్పాట్లు నిజామాబాద్ పేరు ఎక్కడ.మోదీ.**
**కెసిఆర్ ఇద్దరు తోడు దొంగలే**
**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



నిజామాబాద్. ఏప్రిల్ 22. సెప్టెంబర్ 17 లోపు చక్కర పరిశ్రమను పునరుద్ధరిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జన జాతర సభలో సోమవారం సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కమిటీ వంద రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీ రీ ఓపెన్ చేస్తానని చేయలేదని పసుపు బోర్డు పేలేదని కవిత ఓటమి తర్వాత వచ్చిన వ్యక్తి ఎటువంటి వ్యక్తి అనేది మీకు తెలుసు అంటూ పసుపు బోర్డు పేరుతో అరవింద్ ప్రజలను మోసం చేసిం దన్నా రు.పసుపు బోర్డు ఏర్పాటుపై మోదీ ఇచ్చిన ప్రకటనలో ఎక్కడ నిజామాబాద్ పేరు లేదన్నారు. నిజామాబాద్ లోనే బోర్డు ఏర్పాటానికి స్పష్టంగా చెప్పకుండా నోటు విడుదల చేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలయ్యాక బోర్డుని ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని నిజామాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి అయిన జీవన్ రెడ్డిని వ్యవసాయ కేంద్ర మంత్రిగా చూస్తామన్నారు. జీవన్ రెడ్డిని గెలిపించాలని సీఎం కోరారు. జీవన్ రెడ్డిని గెలిపించండి కేంద్ర మంత్రిని చేసుకోండని అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అయిన బాజిరెడ్డి గోవర్ధన్ కు ఓటేస్తే అరాచకం తప్ప ఏమి ఉండదన్నారు. ఒకసారి ఓటమి కూడా గెలుపునకు పునాది వేస్తుందని సీఎం చెప్పారు. 2018 ఎన్నికల్లో ఓడిపోతే మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచి కాంగ్రెస్ అధిష్టానాన్ని ఆకర్షించి పిసిసి చీఫ్. సీఎం అయ్యానని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయారని ఎంపిక ఆయనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆరోగ్యారెంటీ రుణమాఫీ పథకం చేపట్టలోపే ఎన్నికల కోడ్ వచ్చిందని ఎన్నికల కోడ్ ముగియగానే రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం హామీ ఇచ్చారు. ఆగస్టు 15 లోపు రూ. రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. రైతులు ఎంత పంట పండించిన 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రతి గింజ కొంటారని తెలిపారు. దేవుడి గుడిలో ఉండాలి.భక్తి గుండెల్లో ఉండాలి కానీ మోదీ దేవుడిని భక్తిని ఓట్లుగా మార్చుకుంటున్నారన్నారు. అంతకుముందు అదిలాబాదులో జరిగిన జన జాతర సభలో సీఎం మాట్లాడుతూ నాగోబా జాతరకు నాలుగు కోట్లు కేటాయించుకున్నాం. కుప్పిటిప్రాజెక్టును నిర్మించి అదిలాబాదును సస్యశ్యామలం చేస్తాం. తుమ్మిడి హట్టిలో ప్రాణహిత చేవెళ్ల -ప్రాజెక్టు కడదాం దానికి బి ఆర్ అంబేద్కర్ పేరు పెడతాం అదిలాబాదులో కొత్త యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం మోడీ కేసీఆర్ ఇద్దరు తోడు దొంగలే. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక అన్నదాత పండించిన ప్రతి గింజ కొంటున్నాం. ఉచిత బస్సుల్లో 35 కోట్ల మంది మహిళలు ప్రయాణించారు. 10 ఏళ్లలో కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వకుంటే. కాంగ్రెస్ మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చింది. బీసీ జనగణన చేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. ఇక్కడ ఉన్న సిసిఐ సిమెంట్ పరిశ్రమను మోడీ కేసీఆర్ కలిసి మూసేశారు. తొందర్లోనే దీన్ని తెరిపిస్తాం రూ. 500 కే మేం గ్యాస్ సిలిండర్ ఇస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని వాళ్ళిద్దరు అంటున్నారు. ఉచిత కరెంటుతో పేదల ఇల్లు వెలుగుతుంటే వాళ్ళ కడుపు మండుతుంది గత ప్రభుత్వ పాలన పండించిన ధాన్యం కొనకపోవడం రైతులు కల్లాలలోనే చనిపోయారని రేవంత్ రెడ్డి అన్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న దేశాన్ని కాపాడాలంటే మళ్లీ కాంగ్రెస్ గెలవాలని రేవంత్ రెడ్డి అన్నారు. అదిలాబాదులో మంత్రి సీతక్క. మంత్రి శ్రీధర్ బాబుఆదిలాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి అత్రం సుగుణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం కోరారు. కాగా అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ బి ఆర్ ఎస్. బిజెపిపై తీవ్రమైన విమర్శలు చేశారు. మతం పేరుతో చిచ్చు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిజామాబాదులో జరిగిన బహిరంగ సభలో నిజామాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత రైతాంగానికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తాను చూస్తానని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి. ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్. మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్. అధికార పార్టీ వివిధ స్థాయి కార్పొరేషన్ చైర్మన్ నాయకులు పాల్గొన్నారు. కాగా సభకు జిల్లా పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు.

## లోక్ సభ ఎన్నికల్లో ఎన్డిఎ కూటమికి 400 సీట్లు: పీయూష్

రంగారెడ్డి: 2047 నాటికి వికసిత్ భారతే మోడీ సర్కార్ లక్ష్యమని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. మోడీ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అని చెప్పారు. చేవెళ్ల ఎంపి అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జహీరాబాద్ ఎంపి అభ్యర్థిగా



బీబీ పాటిల్ నామినేషన్లు దాఖలు చేశారు. చేవెళ్ల స్థానం నుంచి బిజెపి తరఫున విశ్వేశ్వర్ రెడ్డి బరిలోకి దిగారు. కొండా విశ్వశ్వర్ రెడ్డి, బిబి పాటిల్ నామినేషన్ కార్యక్రమంలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడారు. మోడీ హవాతోనే తెలంగాణలో క్లీన్‌స్వీప్ చేస్తామని, లోక్ సభ ఎన్నికల్లో ఎన్డిఎ కూటమికి 400 సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. పదేళ్లలో నాలుగు కోట్ల ఇళ్లకు తాగు నీరు అందించామని, మోడీ పేద ప్రజలకు రక్షణగా ఉంటారన్నారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ఏమీ చేయలేదని, కాంగ్రెస్ అంటేను అవినీతి? కుటుంబ పాలన అని విమర్శించారు.

## తీహార్ జైలు అధికారులపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ: తన ఆరోగ్యంపై తీహార్ జైలు అధికారులు ఇస్తున్న నివేదికలపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌గ్ర్భాంతి వ్యక్తం చేశారు. డయాబెటిస్ వల్ల తన బ్లడ్ సుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నాయని, ఇందుకు తనకు ఇన్సులిన్ అవసరమని తెలిపారు.రాజకీయ ఒత్తిడుల వల్లే తన ఆరోగ్యంపై తప్పుడు నివేదికలిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు తీహార్ జైలు సూపరింటెండెంట్‌కు కేజ్రీవాల్ ఒక లేఖ రాశారు. తన గ్లూకోజ్ స్థాయిలు ప్రమాదకర స్థితిలో 250 నుంచి 320 మధ్య ఉన్నాయని తెలిపారు.ఏప్రిల్ 20న డాక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో సుగర్ లెవెల్స్ ప్రస్తావనేది కేజ్రీవాల్ తీసుకురాలేదని తీహార్ జైలు వర్గాలు చెబుతున్నాయి. అంతకుముందు ఏప్రిల్ 19న ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఇచ్చిన నివేదికలో కేజ్రీవాల్‌కు ట్యాబ్లెట్లు సరిపోతాయని డాక్టర్లు చెప్పినట్లు జైలు అధికారులు తెలిపారు. కాగా, లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

# కాంగ్రెస్‌ను కూల్చే అవసరం మాకు లేదు

**ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ చరిత్ర**
**బిజెపి అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యలు**



కరీంనగర్,ఏప్రిల్ 22: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం గానీ, అవసరం గానీ బీజేపీకి లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రభుత్వాలను కూల్చడం కాంగ్రెస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని వ్యాఖ్యానించారు. కరీంనగర్ లోక్‌సభ పరిధిలో పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాపం.. కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులే దొరకట్లేదని ఎద్దేవా చేశారు. 'రాముడిపై భక్తి ఉండాలి. కానీ.. రాముడి పేరు వింటేనే బీఆర్ఎస్, కాంగ్రెసోళ్లు భయపడిపోతున్నారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనేటోళ్లను ఏమనాలె? బీఆర్ఎస్ గుడిని మింగే రకమయితే, కాంగ్రెస్ గుడిలోని లింగాన్ని కూడా మింగే రకం' అని నిప్పులు చెరిగారు. తనను ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుమ్మక్కు కుట్రలకు తెరదీశాయన్నారు. మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొన్నం ప్రభాకర్ కుమ్మక్కై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను సంక్షోభంలోకి నెట్టారని సంజయ్ ఆరోపించారు. యారన్ కొనుగోళ్లలో రూ.కోట్ల మేర దోపిడీ జరుగుతుంటే, నేతన్నలు నష్టపోతుంటే.. ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? అని నిలదీశారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి బాధ్యత వహించాల్సింది బీఆరెస్సేనని అన్నారు. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు కొన్ని కంపెనీల వద్ద నుంచే నూలు కొనుగోలు చేయాలని షరతు పెట్టారని, ఆ కారణంగానే నేతన్నలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్‌తో కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలన్నా... చేనేత కార్మికుల సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ఈ అంశాలపై విచారణ చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాల్ విసిరారు. చేనేత కార్మికులకు ఏడాదిపాటు ఉపాధికి ఇబ్బంది లేకుండా ఆర్డర్లు ఇవ్వాలని, పాత విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలని, రూ.370కోట్లతో ప్రవేశపెట్టిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అంతకంటే ఎక్కువ మోసం జరుగుతోందని ధ్వజమెత్తారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల పరిహారం ఇస్తామన్న కేసీఆర్, కేటీఆర్ మాటలు గాలికి ఎగిరిపోయాయని మండిపడ్డారు. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన వడ్లన్నీ ప్రభుత్వమే కొనాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వేలాది క్వింటాళ్ల వడ్లు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎన్నికల ముందు మమతకు భారీ షాక్

**2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ రద్దు**
**కోల్‌కతా హైకోర్టు సంచలన తీర్పు**



కోల్‌కతా,ఏప్రిల్ 22 : పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో కలకత్తా హైకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ నియామక పక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీని కింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక పక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ నియామక పక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ పిటిషన్లపై విచారణ నిమిత్తం కోల్‌కతా హైకోర్టులో ప్రత్యేక డివిజన్ బెంచ్ ఏర్పాటైంది. దీనిపై సుదీర్ఘ విచారణ జరిపిన ఈ ధర్మాసనం.. 2016 నాటి టీచర్ల నియామక పక్రియలో అవకతవకలు జరిగినందున అది చెల్లదని తీర్పు వెలువరించింది. తక్షణమే ఆ నియామకాలను రద్దు చేసి కొత్త నియామక పక్రియ ప్రారంభించాలని పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌ను సూచించింది. నాటి వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరిపి మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో 2016 ఉపాధ్యాయ నియామక పక్రియతో ఉద్యోగాలు పొందిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నాలుగు వారాల్లోగా తాము అందుకున్న వేతనాలను తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది.

ఆ డబ్బు వసూలు బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగించాలని సూచించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన కేసులో మాజీ విద్యాశాఖ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత పార్థా ఛటర్జీ ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అయితే కోల్‌కత్తా హైకోర్టు తీసుకున్న తాజా నిర్ణయం.. మమతా ప్రభుత్వానికి పెద్ద దెబ్బ అనే అభిప్రాయం అయితే రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అయితే ఈ మొత్తం ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర భర్తీ పక్రియ మళ్లీ తాజాగా నిర్వహించాలని సూచించింది. ఈ పక్రియ అంతా పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ జరగాలని ఆ ఆదేశాల్లో ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక 2016లో ఎయిడ్ స్కూళ్లలోఉపాధ్యాయులు, ఉపాధ్యాయే తరుల భర్తీకి రాష్ట ప్రభుత్వం స్టేట్ లెవెల్ సెలక్షన్ టెస్ట్ నిర్వహించింది. మొత్తం 24,640 ఉపాధ్యాయల పోస్టులకు ఈ పరీక్ష నిర్వహించారు. దీంతో దాదాపు 23 లక్షల మంది ఈ పరీక్షకు హాజరయ్యారు.

# ఏపి టెన్త్ ఫలితాలు విడుదల

**ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదు**
**బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణతతో బాలికల పైచేయి**
**96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమస్థానం**
**62.47 శాతంతో చివరి స్థానంలో నిలిచిన కర్నూలు**



విజయవాడ,ఏప్రిల్22 : పదోతరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం ఉదయం 11 గంటలకు విజయవాడలో ఏపి విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ విడుదల చేశారు. ఫలితాలను వెబ్ సైట్‌లో చూడొచ్చు. ఏపీ పదో తరగతి ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత వివరాలను విద్యా కమిషనర్ సురేష్ కుమార్ వివరించారు. బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.32 శాతం పాసయ్యారు. 2,803 పాఠశాలలు శతశాతం.. 17 స్కూళ్లలో సున్నా ఉత్తీర్ణత నమోదైంది. 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో నిలవగా.. 62.47 శాతంతో కర్నూలు చివరి స్థానం దక్కించుకుంది. ఏపీ రెసిడెన్షియల్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 96.72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో 94.56, ఆశ్రమ పాఠశాలల్లో 90.13 శాతం, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో 88.96 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 89.64 శాతం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 79.38 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో 80.01 శాతం, మున్సిపల్ హైస్కూళ్లలో 75.42 శాతం విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో 74.40 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఫలితాల్లో 69.26 శాతం ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు. 11.87 శాతం సెకండ్ క్లాస్, 5.56 శాతం మంది థర్డ్ క్లాస్‌లో పాసయ్యారు. మే 24 నుంచి జూన్ 3 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. రేపటి నుంచి ఆన్‌లైన్‌లోనే రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. 4 రోజుల్లో అధికారిక వెబ్‌సైట్ నుంచి మెమోలు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. పదో తరగతి పరీక్షలను మార్చి 18 నుంచి 30 వరకు నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరీక్షలకు దాదాపు 6.3 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 86.69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

శ్రీ ప్రస్థానం

సంపాదకీయం

# హంగ్ వస్తే... జమిలి లెక్కేంటీ

ఎప్పటి నుంచో వినిపిస్తున్నట్లుగానే మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ జమిలి ఎన్నికలకు జైకొట్టింది. ఈ కమిటీ తను నివేదించిన నివేదికలో పలు అంశాలకు సిఫార్సు చేసింది. హంగ్ వచ్చినా, అవిశ్వాస తీర్మానం వంటి పరిస్థితులు నెలకొన్నా,మళ్ళీ ఎన్నికలు నిర్వహించి కొత్త సభను ఏర్పాటుచేయాలని సూచించింది. ఎల్లవేళలా,అధికారంలో ఉండే పార్టీలకు సంపూర్ణమైన మెజారిటీ ఉండకపోవచ్చు.సంకీర్ణంగా ప్రభుత్వాలు నడిపే క్రమంలో, విభేదాల వల్ల ప్రభుత్వం పడిపోయినప్పుడు,ఎన్నికలు మళ్ళీ నిర్వహించాల్సి వస్తుంది. ఇటువంటి సందర్భాల్లో ఏమి చేయాలి? అనే సందేహాలు ఉన్నాయి. ఇలా జమిలి ఎన్నికల అంశంలో అనేక అనుకూల, ప్రతికూల అంశాలు,సందేహాలు, అనుమానాలు ఉన్నాయి. వీటన్నింటిపై దేశ వ్యాప్తంగా సమగ్రమైన చర్చ జరగాలి. ప్రజామోదాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలి.చర్చలో అన్ని పార్టీలు పాల్గొనాలి.మంచిచెడు, లాభనష్టాలు బేరీజువేసుకోవాలి. “కేవలం ఇది చర్చించే విషయం కాదని,భారత్ కు ఎంతో అవసరం”, అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేకమార్లు ఉద్ఘాటించారు. పార్టీల రాజకీయ స్వార్ధాలు ఎట్లా ఉన్నా,దేశ ప్రజల మంచికి,దేశ ప్రగతికి పట్టంకట్టే విధానాలను స్వాగతించవచ్చు.ఒకప్పటి ఏకకాల ఎన్నికలను పునరుద్ధరించాలన్నది ప్రధాన సిఫార్సు.దేశానికి స్వాతంత్ర్య లభించిన తొలిరోజుల్లో ఈ వ్యవస్థ ఉండేది. ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంతో పాటు దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేయడానికి జమిలి ఎన్నికలు ఉపయోగపడతాయని బిజెపి ప్రభుత్వం చెబుతున్న మరోమాట. అసెంబ్లీ,లోక్ సభ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం తొలిదశ కాగా,ఈ ఎన్నికలు జరిగిన 100రోజుల లోపే మున్సిపాలిటీలు, పంచాయతీలకు కూడా ఎన్నికలు నిర్వహించడం రెండో దశలో జరగాల్సిన కార్యాచరణగా ఉండాలని ఈ కమిటీ బలంగా చెబుతోంది. కాకపోతే,దీనికోసం ఆర్టికల్ 325ను సవరించాలి. ఈ సవరణకు రాష్ట్రాల సహకారం అవసరం. రేపటి ఎన్నికల ఫలితాల తర్వాత కానీ,ఆ యా పార్టీల బలాబలాలు తెలియరావు. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసే దిశగా కమిటీ పనిచేయడం కూడా ప్రారంభించింది. ప్రజల నుంచి సూచనలు, సలహాలను ఆహ్వానించింది. స్పందన కూడా విశేషంగా వచ్చింది. వేలాదిగా ఈ -మెయిల్స్ వచ్చాయి. కేంద్రం మొన్నామధ్యనే 6 జాతీయ పార్టీలు, 33 ప్రాంతీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. ఇప్పటివరకూ 35 పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించినట్లు తెలుస్తోంది.జమిలి ఎన్నికలకు సంబంధించి న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది. మరి కొన్ని నెలల వ్యవధిలోనే సాధారణ ఎన్నికలు జరగాల్సిన నేపథ్యంలో,ప్రతిపక్ష పార్టీల వ్యాఖ్యల వేడి పెరుగుతోంది.అనేకసార్లు లోక్ సభ రద్దయిందని, భవిష్యత్తులో కూడా అటువంటి పరిస్థితులు తలెత్తుతాయనే భయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఓటర్ల ఎన్నికల విశ్వాసాన్ని ఉల్లంఘించడం న్యాయమా? అని ఆమె ప్రశ్నిస్తున్నారు.తృణమూల్ పాటు మిగిలిన ప్రతిపక్ష పార్టీలకు అనేక భయాలు ఉన్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు ఎన్నో అనుమానాలు ఉన్నాయి.'జమిలి' అంటే రాష్ట్రాలపై దాడి చేయడమేనని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శనా బాణాలు సంధిస్తునే వున్నారు.ఈ ఎన్నికల వల్ల సామాన్యులకు ఒరిగేదేంటని కేజ్రీవాల్ ప్రశ్నిస్తున్నారు. 2029 నుంచి లోక్ సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేలా లా కమిషన్ ఓ ఫార్ములా రూపొందిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. లా కమిషన్ ఇంకా తుది నివేదికను తయారుచేయాల్సివుంది. పంచాయతీల నుంచి పార్లమెంట్ దాకా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్నది బిజెపి ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ముఖ్యంగా,దీనివల్ల డబ్బు ఆదా అవుతుందని,ఆ ధనాన్ని అభివృద్ధి పనుల కోసం కేటాయించవచ్చని మోదీ సర్కార్ వాదిస్తోంది.ఈ చర్చ ఈనాటిది కాదు.2019లో రెండవసారి అధికారంలోకి వచ్చిన వెనువెంటనే అన్ని పార్టీలను ఆహ్వానించి దీనిపై చర్చ కూడా జరిపారు.అప్పట్లో దేశ వ్యాప్తంగా మొత్తం నలభై రాజకీయ పార్టీలను ఈ సమాలోచనకు ఆహ్వానించారు. 21పార్టీలు మాత్రమే హాజరయ్యాయి.తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రాంతీయ పార్టీలు అప్పట్లో జమిలి ఎన్నికలకు జై కొట్టాయి. వచ్చిన మిగిలిన పార్టీలు విభిన్న స్వరాలను వినిపించాయి. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగానే ఉంది. లోక్ సభకు,శాసనసభలకు సమాంతరంగా ఏకకాలంలో జరపడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి, ప్రధానంగా ఖర్చు కలిసివస్తుందన్నది వాస్తవమే. వివిధ ఎన్నికల కోడ్ పేరుతో జరగాల్సిన కార్యక్రమాలు జరగకుండా పనులు ఆగిపోవడం, సమయం వృధా అవ్వడం మొదలైన వాటికి అడ్డుగోడ పడుతుంది.తద్వారా పనిరోజులు పెరుగుతాయి.ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. కనీసం రెండు,మూడు రాష్ట్రాలలో ఎన్నికలు తప్పనిసరిగా వస్తుంటాయి.ఈ నేపథ్యంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోడానికి వెనుకాడే పరిస్థితి వస్తుంది.అదే అన్ని చోట్ల సమాంతర ఎన్నికల విధానం అందుబాటులో ఉంటే,కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి మరింతగా పరిపాలనపై దృష్టి సారించే వెసులుబాటు ఉంటుంది. ఐదేళ్లకొకసారి అన్ని వ్యవస్థలకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల రాజకీయ సుస్థిరత నెలకొనే అవకాశం ఉంది.బిజెపి ప్రతిపాదిస్తున్న జమిలి ఎన్నికలపై కొందరు అనేక అనుమానాలు, సందేహాలు,అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఈ ప్రతిపాదన వల్ల ఎటుచూసినా,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికే ఎక్కువ మేలుజరుగుతుందనీ,అందుకే, దీనిపై బలంగా ప్రచారం చేస్తోందనే భావంలో ప్రతిపక్షాలు ఉన్నాయి.కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సహజంగా ఆధిక్యత వస్తుందనీ,దాని వల్ల ప్రాంతీయ పార్టీలకు నష్టం జరుగుతుందనే భయంలో కొన్ని ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి.దీని వల్ల వారు అనుసరించే విధానాల వల్ల దేశ సమగ్రతకు జమిలి ఎన్నికల వల్ల భంగం కలిగే ప్రమాదం ఉందనీ కొందరు విమర్శిస్తున్నారు.పరోక్షంగా అధ్యక్ష వ్యవస్థకు నిర్మాణం చేపట్టే ప్రతిపాదనలు దీని వెనకాల దాగి ఉన్నాయనే భయాలు కొందరిలో లేకపోలేదు.ఈ భయాలన్నీ ప్రధాన జాతీయ పార్టీ కాంగ్రెస్ కు, ఆ పార్టీని అనుసరిస్తున్న కొన్ని పార్టీలకు ఉన్నాయి. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే, కొన్ని శాసనసభల పదవీకాలాన్ని కుదించాలి,కొన్నింటిని పొడిగించాలి.ఇటువంటి కీలకమైన చర్యలకు రాజ్యాంగ సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది.దీనికి సరిపడా బలం ఉభయ సభల్లోనూ బిజెపికి ఉంది. 'సమాంతర ఎన్నికల'పై, 2018 ఆగస్టులో లా కమిషన్ ఒక ముసాయిదా నివేదిక సమర్పించింది.

# నియోజకవర్గాల్లోనే కేసీఆర్ యాత్ర

హైదరాబాద్, ఏప్రిల్ 22, తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఒకవైపు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. ఇంకోవైపు కూతరు అరెస్ట్.. మరోవైపు పార్టీని వీడుతున్న నేతలు.. ఇలా వరుస పరిణామాలతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఈ తరుణంలో లోక్‌సభ ఎన్నికలు వచ్చాయి. ఇప్పటికే క్యాడర్‌లో నిస్తేజం.. నైరాశ్యం నెలకొంది. ఈ పరిస్థితిలో లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గెలుపు, క్యాడర్‌లో ఉత్సాహం, ఉత్తేజం నింపడమే లక్ష్యంగా కేసీఆర్ ఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే బస్సు యాత్ర చేయాలని నిర్ణయించారు. ఏప్రిల్ 24 నుంచి తెలంగాణ వ్యాప్తంగా బస్సు యాత్రకు శ్రీకారం చుట్టబోతున్నారు. మే 10వ తేదీ వరకు నిర్వహించే ఈ యాత్రలో 24 రోడ్‌షోలు నిర్వహించబోతున్నారు. ఈమేరకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇది పూర్తిగా ఎన్నికల ప్రచార యాత్రం. కానీ, దీనిని అధికారికంగా ఆ పార్టీ ప్రకటించుకోలేని పరిస్థితి. ప్రజల సమస్యల పరిష్కార యాత్రగా పరిష్కారం చేసుకుంటోంది. ఇదిలా ఉంటే కేసీఆర్ బస్సు యాత్రలో ఐదు నియోజకవర్గాలను వదిలేశారు. 12 నియోజకవర్గాల్లో మాత్రమే సాగాలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. దీంతో ఆ ఐదు నియోజకవర్గాలను ఎవరి కోసం వదిలేశారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కేసీఆర్ బస్సు యాత్రలో ఆదిలాబాద్, చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాలు లేవు. దీంతో ఆ నియోజకవర్గాలను కేసీఆర్ కావాలనే తప్పించారని తెలుస్తోంది. వాటిలో మల్కాజ్‌గిరి, చేవెళ్ల, సికింద్రాబాద్, ఆదిలాబాద్ స్థానాలను బీజేపీకి వదిలేసినట్లు తెలుస్తోంది. ఇక హైదరాబాద్ స్థానాన్ని ఎంఐఎంకు కేటాయించారని ప్రచారం జరుగుతోంది.కూతురు కవితను జైలు నుంచి బయటకు తీసుకు వచ్చేందుకు కేసీఆర్ ఇప్పటికే బీజేపీ నుంచి సుపారీ తీసుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందులో భాగంగానే లోక్‌సభ ఎన్నికల్లో పలు స్థానాల్లో డమ్మీ అభ్యర్థులను నిలిపారని తెలిపారు. ఇప్పుడు రేవంత వ్యాఖ్యలను నిజం చేసేలా కేసీఆర్ బస్సు యాత్రను 5 నియోజకవర్గాలను మినహాయించారు. ఆదిలాబాద్, చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాల్లో బస్సు యాత్ర లేదు. దీంతో బీజేపీ ? బీఆర్ఎస్ ఒక్కటే అన్న కాంగ్రెస్ ఆరోపణలకు బలం చేకూరుతోంది.ఇదిలా ఉంటే.. బస్సు యాత్ర లేని నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ నేతలు పేర్కొంటున్నారు. కానీ ఏప్రిల్ 24 నుంచి మే 10వ తేదీ వరకు పూర్తిగా కేసీఆర్ షెడ్యూల్ ఖరారైంది. ఈ నేపథ్యంలో ఐదు నియోజకవర్గాల్లో సభలు లేనట్లే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. హైదరాబాద్‌లో మాత్రం కేటీఆర్, హరీశ్‌రావుతో రోడ్‌షోలు నిర్వహిస్తారని సమాచారం. మిగతా నాలుగు నియోజకవర్గాలను బీజేపీ కోసం వదిలేసినట్లే అని తెలుస్తోంది.



# పొలిటికల్ మైండ్ గేమ్ లో పార్టీలు

హైదరాబాద్, ఏప్రిల్ 22, తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ గెలుపు కోసం తమ అస్త్రశస్త్రాల సిద్ధం చేశాయి. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 10-12 స్థానాలు గెలుచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మరో జాతీయ పార్టీ బీజేపీకి మళ్లీ మోదీ క్రేజే గెలుపు గుర్రమని భావిస్తోంది. గులాబీ పార్టీ గెలుపునకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు.ఈ మూడు పార్టీలు తమ తమ బలాబలాలను సమీకరించుకుని 17 ఎంపీ స్థానాల్లో మెజార్టీ స్థానాలు గెలవడానికి కృషి చేస్తున్నాయి. దీని కోసం అన్ని పార్టీలు మైండ్ గేమ్ స్టార్ట్ చేశాయి. గెలుపు తమదేనంటూనే... ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఈ ఎన్నికల తర్వాత ప్రభుత్వం కూలుతుందని ఓ పార్టీ అంటే, మరో పార్టీ ఈ ఎన్నికల తర్వాత కొన్ని పార్టీలు ఉనికి కోల్పోతాయని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకోగా, మిత్రపక్షం సీపీఐ ఒక స్థానంలో గెలిచింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా ఉత్తర, దక్షిణ తెలంగాణలో మెజార్టీ అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. ఈ లెక్కన దాదాపు 12 సీట్ల వరకు తాము గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన, ఆరు గ్యారంటీల అమలు, రాహుల్ గాంధీ పాదయాత్ర, బీజేపీ వ్యతిరేక గాలి తమకు కలిసి వస్తుందన్నది హస్తం పార్టీ అంచనా. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్ పెట్టిన బీఆర్ఎస్ మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయి బీఆర్ఎస్ క్యాడర్ లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతోంది. తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి బీజేపీనే తప్ప బీఆర్ఎస్ కాదని నేతలు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసే వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా, కోమటి రెడ్డి వంటి మంత్రులు ఇలాంటి వ్యాఖ్యలతో మైండ్ గేమ్ లో దిగారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో 4 స్థానాల్లో మాత్రమే కమలం పార్టీ విజయం సాధించింది. ఈ దఫా దశ తిరిగి పది స్థానాలకుపైగా తెలంగాణలో దక్కించుకుంటామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే మాత్రమే బీజేపీ నుంచి గెలిచారు. కాని 4 ఎంపీ స్థానాల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సికింద్రాబాద్‌లలో గెలిచి బీజేపీ సంచలనం సృష్టించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 7 శాతం ఓట్లతో ఒక్క స్థానం గెలిచిన బీజేపీ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 14 శాతం ఓట్లతో 8 స్థానాలు గెల్చుకుంది. అంతే కాకుండా దాదాపు 19 స్థానాల్లో రెండో స్థానంలో బీజేపీ నిలబడటం విశేషం . ఇందులో ఎక్కువ గ్రేటర్ హైదరాబాద్ అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పనిసరిగా 10 స్థానాల వరకు గెలుస్తామని కమలం నేతలు చెబుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ కూడా ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ చేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ అసంతృప్త నేతలను తమ పార్టీలో చేర్చుకుంది. కొందరికి టికెట్లు కూడా ఇవ్వడం జరిగింది. ఇదే క్రమంలో బీజేపీ మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే ప్రభుత్వాన్ని కూల్చేస్తాం అని అల్టిమేటం జారీ చేయడం విశేషం. తమ పార్టీ గేట్ ఓపెన్ చేస్తే 48 గంటల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం చెబుతున్నారు. బొటా బోటి మెజార్టీతో ఉన్న కాంగ్రెస్, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న స్థానాల్లో గెలవకపోతే ప్రభుత్వ మనుగడ కష్టమేనని కమలం నేతలు తమ అంతర్గత సంభాషణల్లోను చెబుతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ...పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు కమలం నేతలు సన్సేషనల్ కామెంట్స్ చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిలబడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు జిల్లా యాత్రలు చేపట్టారు. రైతులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు. 39 అసెంబ్లీ స్థానాలు గెలవడంతో ఈ దఫా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 1 లేదా రెండు స్థానాల్లోనే గెలుస్తుందని సర్వేలు చెప్పడంతో కారు క్యాడర్‌లో నిరుత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేసీఆర్ ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం బీజేపీ చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేస్తున్నారు.

# వికారాబాద్ జిల్లాలో ఆర్టీసీ డ్రైవర్ ను కొట్టిన ప్రయాణికుడు



వికారాబాద్: ఆర్టీసీ డిపోలో బస్సులు నిలిచిపోయయి. డ్రైవర్ పై ప్రయాణికుడు దాడికి దిగినందుకు గాను నిరసనగా డ్రైవర్లు బస్సులు నిలిపివేశారు. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ డిపోలో బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న రాములు అనే వ్యక్తిపై నవాజ్ అనే ప్రయాణికుడు దాడి చేశాడు.బస్సు అలస్యంగా వచ్చిందని నవాజ్ డ్రైవర్, కండక్టర్ ను ప్రశ్నించగా.. భోజనం చేస్తున్నాం.. ఐదు నిమిషాల్లో బయలు దేరుతామని డ్రైవర్, కండక్టర్ చెప్పారు.ఈ క్రమంలోనే ఆగ్రహం తెచ్చుకున్న నవాజ్ డ్రైవర్ రాములు పైకి దాడికి దిగాడు. ఘటనపై తోటి వారు కలగజేసుకుని సర్దిచెప్పారు. ఆర్టీసీ అధికారులు ఘటనపై వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు నవాజ్ పై చర్యలు తీసుకోవాలని బస్సులు నిలిపి ఆందోళనకు దిగారు డ్రైవర్లు . పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాం కేసు నమోదయ్యిందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# అమెరికాలో తీవ్ర విషాదం

హైదరాబాద్, ఏప్రిల్ 22అమెరికాలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది. కరీంనగర్ (, జనగామ జిల్లాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు అక్కడి పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ స్వాతి, డాక్టర్ నవీన్ దంపతుల కుమారుడు నివేశ్ (20), జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండలంలోని శివునిపల్లికి చెందిన స్వర్ణకారుడు పార్శి కమల్ కుమార్, పద్మ దంపతుల పెద్ద కుమారుడు గౌతమ్ కుమార్ (19) అమెరికాలోని అరిజోనా స్టేట్ విశ్వ విద్యాలయంలో బీటెక్ రెండో ఏడాది చదువుతున్నారు. శనివారం రాత్రి వీరు తమ స్నేహితులతో కలిసి వర్సిటీ నుంచి కారులో ఇంటికి వస్తుండగా.. వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం వీరి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదం వెనుక సీట్లో కూర్చున్న నివేశ్, గౌతమ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం మృతుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతదేహాలను స్వగ్రామాలకు తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గౌతమ్ కుమార్ మృతదేహం స్వగ్రామం చేరుకోవడానికి రెండు, మూడు రోజుల సమయం పడుతుందని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. నివేశ్ మృతదేహాన్ని హుజూరాబాద్ తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

# కంగనా రనౌత్ సంయమనం పాటించాలి : హిమాచల్ సీఎం




లోక్‌సభ ఎన్నికల్లో నేతల మధ్య డైలాగ్ వార్ ముదురుతోంది. హిమాచల్ ప్రదేశ్‌లో మండి నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం కొనసాగుతుండగా హిమాచల్ ప్రదేశ్ సీఎం, కాంగ్రెస్ నేత సుఖ్వీందర్ సింగ్ సుఖు కీలక వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ నేతలు అమర్యాదక వ్యాఖ్యలు చేయబోరని, తమకు అలాంటి వైఖరిపై విశ్వాసం లేదని సుఖ్వీందర్ సింగ్ స్పష్టం చేశారు. తాము లోక్‌సభ ఎన్నికల్లో అంశాల వారీగా తాము పోరాడతామని తేల్చిచెప్పారు. కంగనా రనౌత్ కూడా సంచలన, అమర్యాదకర వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.ఇక మండి నుంచి బాలీవుడ్ నటిపై హిమాచల్ ప్రదేశ్ మాజీ సీఎం వీరభద్ర సింగ్ కుమారుడు విక్రమాదిత్య సింగ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలో నిలిపింది. ఇక హిమాచల్ ప్రదేశ్‌లోని నాలుగు లోక్‌సభ స్థానాలకు జూన్ 1న లోక్‌సభ ఎన్నికల ఏడో దశలో పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు.

# 2030 వరకు తెలంగాణ ఎడారిగా మారబోతుంది

**మీరు వింటున్నది నిజమే**

**ప్రముఖ వ్యాసకర్త సయ్యద్ జావిద్ పాషా**

కమాన్ పూర్, రాబోయే 2030 వరకు తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారబోతుందని ప్రముఖ వ్యాసకర్త ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ కి చెందిన సయ్యద్ పాషా తెలిపారు.తెలంగాణ ప్రాంతంలోని నది మానేరు పరిహక ప్రాంతాలలో ఇసుకను తీయడం వల్ల నీటిమట్టం పడిపోతుంది.

10 అడుగుల లోతులో ఉండే నీటి మట్ట ఇప్పటికే ముప్పై అడుగుల వరకు పడిపోయింది భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి ఇప్పటికే పంట పొలాల్లో నీరందకా రైతులు ఇబ్బంది పడుతున్నారుపంట పొలాలు ఎండిపోతున్నాయి. ఇక తాగునీటికి ఇబ్బంది తప్పడం లేదు వర్షాకాలంలో ఎప్పుడో పోయిన వాన ఇంతవరకు జాడలేదు. వర్షాకాలంలో వర్షాలు అధికంగా పడిన నిల్వ చేసుకునే ప్రాజెక్టులు ఎన్ని ఉన్నా అవి తాగు నీటిని సరఫరా చేయడం భవిష్యత్తులో చాలా కష్టంగా మారబోతుంది . ఇక సాగునీరు విషయానికి వస్తే పంటలకు నీరు అందక రైతులు వ్యవసాయం మానుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇక పల్లెల్లో పని లేక పల్లెవాసులంతా పట్నం పోయే పరిస్థితి ఏర్పడుతుంది. రైతులు పంటలు పండిస్తేనే మన 5 వేళ్ళు లోపలికి పోతున్నాయి. అలాంటి రైతుకు ఆధారమైన అటువంటి వనరులైన ఇసుకను తరలించడం వలన భవిష్యత్తులో ఏం జరుగుతుందో భయం వేస్తుంది. ప్రభుత్వాలు ఆదాయాన్ని తప్ప రైతుల భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదురైతులే దేశానికి వెన్నుముక అన్నారువెన్నుముకనే విరిగా కొట్టారు.మన కంట్లోకి మన వేలును గుచ్చుకున్నట్టుంది . బాధ ఇప్పుడు తెలియకపోయినా భవిష్యత్తులో చాలా బాగా తెలుస్తుంది. ఇప్పటికైనా మొద్దు నిద్రను వీడి మన వనరులను మనం కాపాడుకుందాం. మన పిల్లల భవిష్యత్తును కాపాడుదాం.

# లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తొలి విజయం..

**ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖేష్ దలాల్**

సూరత్: గుజరాత్‌లోని సూరత్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్‌కు చెందిన నీలేష్ కుంభానీ నామినేషన్ పత్రాలపై చేసిన సంతకంతో వ్యత్యాసం ఉందని జిల్లా రిటర్నింగ్ అధికారి ఆయన నామినేషన్ పత్రాలను తిరస్కరించారు.అయితే ప్రస్తుతం బీజేపీ అభ్యర్థి 'ముఖేష్ దలాల్' మినహా మిగిలిన బ్యర్థులందరూ తమ నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది.గుజరాత్‌లోని సూరత్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న అభ్యర్థి ప్రస్తుతం ఒక్కరు (ముఖేష్ దలాల్) మాత్రమే మిగిలారు. దీంతో ఈయన ఏకగ్రీవంగా గెలుపొందారు.



ఎన్నికల ఫలితాలు ఇంకా వెలువడకముందే గుజరాత్‌లో బీజేపీ బోణీ కొట్టిందని స్పష్టమవుతోంది.గుజరాత్‌లో లోక్‌సభ ఎలక్షన్లలో పోటీ చేయడానికి కాంగ్రెస్, ఆప్ పార్టీలు రెండూ పొత్తు పెట్టుకున్నాయి. పొత్తు కుదిరిన తరువాత కాంగ్రెస్ 26 స్థానాలకు గాను కాంగ్రెస్ 24 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టగా, ఆప్ భావ్‌నగర్, భరూచ్‌లలో తమ అభ్యర్థులను బరిలోకి దింపింది.

# ప్రతి ఒక్కరు ఓటు విలువ తెలుసుకోవాలి

కమాన్ పూర్ ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలని సాంస్కృతిక కళామండలి కళాకారులు పాటల రూపంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో ముత్తారం మండలం ఒడేడ్ గ్రామంలో ఓటు హక్కు ప్రాధాన్యత పైన మరియు పరిసరాల పరిశుభ్రత పైన బేటి బచావో బేటి పడావో పైన . తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం తమ ఆట పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగినది. పాల్గొన్నటువంటి కళాకారులు.జనగామ రాజనర్సు కోండ్ర వెంకన్న గౌడ్ బుర్ర శంకర్ గౌడ్ సలేంద్ర రాజన్న దీకొండ శ్రావణ్ ఈదునూరి పద్మ జిన్న రమ కన్నూరి రేణుక తదితరులు పాల్గొన్నారు.



# ముంబైలో టాలీవుడ్ పులి.. వేట మొదలైంది!

బాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో కూడా ఇప్పుడు మన హీరోలకు మంచి క్రేజ్ అయితే దక్కుతోంది. ఒకప్పుడు చిరంజీవి నాగార్జున వెంకటేష్ లాంటి హీరోలు అక్కడ డైరెక్టర్ సినిమాలు చేసే మంచి సక్సెస్ అందుకోవాలని అనుకున్నారు. కానీ ఒకటి రెండు సినిమాల వరకే వారి ప్రయత్నాలు తగ్గిపోయాయి. మళ్ళీ పెద్దగా అటువైపుగా ఫోకస్ చేయలేదు. కానీ రాజమౌళి వచ్చిన తర్వాత మన హీరోలకు అక్కడ మంచి డిమాండ్ ఏర్పడింది. డైరెక్ట్ సినిమాలు కాకుండా పాన్ ఇండియా రేంజ్ అంటూ ఒక సరికొత్త ఫార్మర్ సెట్ చేయడంతో మంచి మార్కెట్ అయితే క్రియేట్ అయింది. ఇక రాబోయే రోజుల్లో మన టాలీవుడ్ స్టార్స్ కోసం కూడా అక్కడి దర్శక నిర్మాతలు ఎగబడతారు అని చెప్పవచ్చు. ఇక జూనియర్ ఎన్టీఆర్ ఒక ప్రతిష్టాత్మక హిందీ సినిమాలో కీలకమైన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న బిగ్ బడ్జెట్ మూవీ వార్ 2 సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. హృతిక్ రోషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ కూడా అతనికి దీటుగా పవర్ఫుల్ పాత్రలో సర్ ప్రైజ్ అయితే ఇవ్వబోతున్నాడు. నెగిటివ్ షేడ్స్ లోనే ఆ క్యారెక్టర్ ఉంటుంది అని అంతేకాకుండా పాత్ర బ్యాగ్రౌండ్ లో బలమైన ఎమోషన్ కూడా ఉంటుంది అని ఇదివరకే కొన్ని గాసిప్స్ పుట్టుకొచ్చాయి. రంగంలోకి హీరో ఇక ఇది ఎంతవరకు నిజం అనేది సినిమా వచ్చేవరకు సస్పెన్స్ అనే చెప్పాలి. అయితే ఈ సినిమా షూటింగ్ కోసం ఇటీవల జూనియర్ ఎన్టీఆర్ ముంబైలో దిగిపోయాడు. అందుకు సంబంధించిన వీడియోలు ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. లుక్ అయితే అదిరిపోయిందనే కామెంట్స్ వస్తున్నాయి. దాదాపు మూడు వారాలకు పైగానే ఎన్టీఆర్ ఆ షెడ్యూల్లో పాల్గొనే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ ద్వారా కొన్ని యాక్షన్ సన్నివేశాలను షూట్ చేస్తారని సమాచారం. కేవలం యాక్షన్ ఎలిమెంట్స్ మాత్రమే కాకుండా ఎన్టీఆర్ డాన్స్ తో కూడా బాలీవుడ్ జనాలకు సరికొత్త కిక్ ఇవ్వబోతున్నట్లుగా తెలుస్తోంది. అందరి చూపు అతనిపైనే.. అసలు హృతిక్ రోషన్ టాప్ డాన్సర్ గా బాలీవుడ్లో మంచి క్రేజ్ అందుకున్నాడు. ఇక అతనికి దీటుగా ఎన్టీఆర్ కూడా తన డ్యాన్స్ తో పోటీ ఇస్తే మాత్రం బాలీవుడ్ స్క్రీన్స్ కూడా బ్లాస్ట్ అవుతాయి అని చెప్పవచ్చు. ఈ సినిమా కోసం సౌత్ ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తప్పకుండా సినిమా మాత్రం సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అని చెప్పవచ్చు. మరి దర్శకుడు అయాన్ ముఖర్జీ జూనియర్ ఎన్టీఆర్ ను అంచనాలకు తగ్గట్టుగా ప్రజెంట్ చేస్తాడో లేదో చూడాలి.

# చరిత్ర సృష్టించిన సునీల్ నరైన్

కేకేఆర్ ఆటగాడు సునీల్ నరైన్ ఐపీఎల్‌లో అతి భారీ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో 2 వికెట్లు తీసిన నరైన్..ఐపీఎల్‌లో కేకేఆర్ తరఫున తన వికెట్ల సంఖ్యను 172కు పెంచుకున్నాడు. తద్వారా 17 ఏళ్ల క్యాష్ రిచ్ లీగ్ చరిత్రలో ఓ జట్టు తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అవతరించాడు. నరైన్‌కు ముందు ఈ రికార్డు లసిత్ మలింగ పేరిట ఉండేది.మలింగ ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున 170 వికెట్లు తీశాడు. నరైన్, మలింగ తర్వాత ఈ జాబితాలో బుమ్రా (ముంబై తరఫున 158 వికెట్లు), భువనేశ్వర్ కుమార్ (సన్‌రైజర్స్ తరఫున 150 వికెట్లు), డ్వేన్ బ్రావో (సీఎస్‌కే తరఫున 140 వికెట్లు) ఉన్నారు. ఓవరాల్‌గా ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన రికార్డు యుజ్వేంద్ర చహల్ పేరిట ఉంది. చహల్ వివిధ జట్ల తరఫున 152 మ్యాచ్‌ల్లో 199 వికెట్లు పడగొట్టాడు. చహల్ తర్వాత బ్రావో (183), పియూశ్ చావ్లా (181), భువనేశ్వర్ కుమార్ (174), అమిత్ మిశ్రా (173) టాప్-5 ఐపీఎల్ బౌలర్లుగా ఉన్నారు. ఈ జాబితాలో సునీల్ నరైన్ ఆరో స్థానంలో ఉన్నాడు.ఆర్సీబీతో నిన్న జరిగిన మ్యాచ్ విషయానికొస్తే.. చివరి బంతి వరకు ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో కేకేఆర్ ఒక్క పరుగు తేడాతో భయటపడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేయగా.. ఛేదనలో అద్భుతంగా పోరాడిన ఆర్సీబీ లక్ష్యానికి 2 పరుగుల దూరంలో నిలిచిపోయింది. ఆఖరి ఓవర్లో మూడు సిక్సర్లు బాదిన కర్ణ్ శర్మ ఆర్సీబీని గెలిపించేందుకు విఫలయత్నం చేశాడు. చివరి బంతికి 3 పరుగులు అవసరం కాగా.. ఆర్సీబీ కేవలం ఒక పరుగు మాత్రమే సాధించి స్వల్ప తేడాతో ఓటమిపాలైంది.ఈ గెలుపుతో కేకేఆర్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకగా.. ఆర్సీబీ ఆఖరి స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

# సినీ ప్రస్థానం

## పుష్ప 2 ఒకటి వచ్చేస్తోంది.. అందరి చూపు అతనిపైనే..

రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈమధ్య కథలను సెలెక్ట్ చేయడంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు గా అనిపిస్తోంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు చాలావరకు దూరంగానే ఉంటున్నాడు. కంటెంట్ ఏమాత్రం నచ్చకపోయినా కూడా రిజెక్ట్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. గత 15 ఏళ్ల నుంచి చూసుకుంటే దేవి ప్రతి ఏడాది నాలుగు లేదా ఐదు సినిమాలతో చాలా బిజీగా అయితే కనిపిస్తూ ఉన్నాడు. అయితే గత ఏడాది మాత్రం మెగాస్టార్ వాల్తేరు వీరయ్య సినిమాతో మాత్రమే కనిపించాడు. కమర్షియల్ సినిమాలను



చాలావరకు తగ్గించడంతో తమన్ కు అది బాగా హెల్ప్ అవుతుంది. దేవి మిస్ అయితే మాత్రం దర్శక నిర్మాతలు సెకండ్ ఆప్షన్ గా తమన్ వైపే మొగ్గు చూపుతూ ఉన్నారు. అయితే తమన్ కూడా కొన్ని బిగ్ ప్రాజెక్టులను దేవితో పోటీపడి మరి అందుకుంటున్నాడు. ఈ క్రమంలో మరోవైపు నుంచి అనిరుద్ కూడా గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. ఇక దేవిశ్రీప్రసాద్ ప్రస్తుతం డిఫరెంట్ ప్రాజెక్టులను చాలా బిజీగా మారిపోయాడు. అయితే ఇప్పుడు అతని చేతిలో ఉన్న అసలు ఆయుడం పుష్ప 2. సుకుమార్ సినిమాలకు తప్పితే దేవి మిగతా సినిమాలకు అంత గొప్పగా మ్యూజిక్ ఇవ్వడు అనే కామెంట్ చాలాసార్లు వినిపిస్తూ ఉంటుంది. ఆ రేంజ్ లో కాకపోయినా దేవి అప్పుడప్పుడు ఏదో ఒక సినిమాకు మంచి ట్యూన్స్ అయితే అందిస్తూ ఉంటాడు. కానీ పుష్ప తర్వాత దేవి నుంచి వచ్చిన రౌడీ బాయ్స్, గుడ్ లక్ సఖి, ది వారియర్, ఎఫ్ 3, ఖిలాడి, రంగ రంగ వైభవంగా లాంటి సినిమాలు వచ్చాయి. అయితే ఈ సినిమాలలో సాంగ్స్ మాత్రం అనుకున్నంత స్థాయిలో ఏది కూడా క్లిక్ అయితే కాలేదు. ఇక ఇప్పుడు దేవిశ్రీప్రసాద్ పుష్ప 2 ఆల్బమ్స్ తో మళ్ళీ బౌన్స్ బ్యాక్ అవ్వాల్సిన అవసరం ఉంది. త్వరలోనే ఈ సినిమాలోని మొదటి పాటను విడుదల చేయబోతున్నారు. మే ఫస్ట్ వీక్ లోనే ఫస్ట్ సింగిల్ వచ్చే అవకాశం ఉందట. పుష్ప ఫస్ట్ పార్ట్ లో సాంగ్స్ ఎంతగా క్రేజ్ అందుకున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ముఖ్యంగా క్యారెక్టర్ ను హైలెట్ చేసే 'ఏయ్ బిడ్డ ఇది నా అడ్డా' అనే పాట ఒక సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక ఇప్పుడు పుష్పరాజ్ పాత్రను మరింత ఎలివేట్ చేసే విధంగా చంద్రబోస్ లిరిక్స్ రాసినట్లు తెలుస్తోంది. ఆ లిరిక్స్ కు దీటుగా దేవిశ్రీప్రసాద్ మంచి ట్యూన్స్ అందించినట్లు సమాచారం. ఇక పాట మేకింగ్ విధానం ఊర మాస్ గా ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. బన్నీ తన స్టెప్పులతో పాటకు మరింత అందాన్ని తీసుకొస్తాడు అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక మొదటి సాంగ్ మాత్రం గట్టిగా ఇంపాక్ట్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది. మరి దేవిశ్రీప్రసాద్ ఈసారి ఆడియన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటాడో చూడాలి.


## కాజల్ సత్యభామ.. రిలీజ్ అయ్యేది అప్పుడే..

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్.. రూట్ మార్చేసిన విషయం తెలిసిందే. యాక్షన్, ఫిమేల్ ఓరియెంటెడ్ రోల్స్ చేయడానికి ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపిస్తోంది. ప్రస్తుతం ఆమె పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా సత్యభామ మూవీ తెరకెక్కుతోంది. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ సినిమాలో కాజల్ కు జోడీగా యువ హీరో నవీన్ చంద్ర నటిస్తున్నారు. ఈ మూవీకి సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్..



యాక్షన్ మోడ్ లో సీరియస్ క్యారెక్టర్ చేస్తుండడంతో మంచి ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ రిలీజ్ అవ్వగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది. కొన్ని రోజుల క్రితమే ఈ సినిమా షూటింగ్ 90 శాతం సినిమా పూర్తి చేశామని మేకర్స్ తెలిపారు. కాజల్ అగర్వాల్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ మూవీలోని యాక్షన్ సీక్వెన్స్ లు కంప్లీట్ చేశారని కొనియాడారు.తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు మేకర్స్. మే17వ తేదీన విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. రిలీజ్ డేట్ పోస్టర్ తో పాటు గ్లింప్స్ ను కూడా రిలీజ్ చేశారు. పోస్టర్ లో కాజల్ అగర్వాల్ సీరియస్ లుక్ లో కనిపిస్తోంది. బ్యాక్ గ్రౌండ్ లో ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ మ్యాప్ కనిపిస్తోంది. తెలంగాణ స్టేట్ తో పాటు మహారాష్ట్ర బోర్డర్ కూడా ఉంది. మొత్తానికి పోస్టర్ ఆసక్తిని పెంచుతోంది.ఈ మూవీతో దర్శకుడు శశికిరణ్ తిక్క నిర్మాణ రంగంలో అడుగు పెట్టారు. సూపర్ హిట్ మేజర్, గూఢచారి చిత్రాలకు దర్శకుడిగా వ్యవహరించిన శశికిరణ్ తిక్కా ఈ సినిమాకు స్క్రీన్‌ప్లే కూడా అందిస్తున్నారు. అవురమ్ ఆర్ట్స్ బ్యానర్ పై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. ప్రకాష్ రాజ్, నాగినీడు, హర్షవర్ధన్, రవివర్మ, అంకిత్ కొయ్య, సంపద ఇతర పాత్రలు పోషిస్తున్నారు.కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలను సెలెక్ట్ చేసుకోవడంలో కాస్త డిఫరెంట్ గానే ఆలోచిస్తుంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు కాకుండా కంటెంట్ డిఫరెంట్ గా ఉండేలా కథలను సెలెక్ట్ చేసుకుంటుంది. ఇక ఆమె ఇప్పుడు సత్యబామ అనే మరో డిఫరెంట్ సినిమాతో బాక్సాఫీస్ వద్ద తన అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. మరి ఈ సినిమా ఆమెకు ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి.

## మీరు ఎప్పుడూ కంప్యూటర్ ను చూస్తుంటారా? అయితే కంటి పట్ల ఈ జాగ్రత్తలు చాలా అవసరం



కంప్యూటర్లు ఈ రోజు మనం జీవిస్తున్న విధానాన్ని మార్చాయి, వాటిపై ఆధారపడటాన్ని ఒక క్షణం కూడా వదలకుండా ఉండటం అసాధ్యం. తత్ఫలితంగా, మనం అనివార్యంగా కంప్యూటర్ సిస్టమ్‌ను ఏదో ఒక విధంగా భానిసలం అవుతున్నాము. మిలియన్ల మంది ప్రజలు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉపాధి పొందారు మరియు జీవన ప్రమాణం గతంలో కంటే ఎక్కువగా పెరిగింది. అందువల్ల, పని కోసం కంప్యూటర్లను ఉపయోగించడం మరియు కంప్యూటర్ స్క్రీన్‌ను ఎక్కువ కాలం చూడటం అత్యవసరం. కంప్యూటర్ వినియోగదారులు రోజుకు కనీసం ఎనిమిది నుండి తొమ్మిది గంటలు స్క్రీన్‌ను చూడాలి. వారి మిగిలిన సమయాన్ని సోషల్ మీడియా, ఆటలు మరియు వారి మొబైల్‌లలో వ్యక్తిగత సమాచారం కోసం సమయం వెచ్చిస్తారు.కంప్యూటర్ స్క్రీన్ పుస్తకం లాంటిది కాదు, ఎందుకంటే ఇది కాంతి-ఉద్గార పరికరం. పుస్తకం కాంతిని ప్రతిబింబించడం ద్వారా సమాచారాన్ని అందిస్తుంది. ఇది కళ్ళలో ఒత్తిడి మరియు అలసటకు కారణం. ప్రకృతి ప్రసాధించిన వరం మన కళ్ళు. చాలా సున్నితమైన ఈ కళ్ళకు ప్రతిబింబించే కాంతి మీద ఆధారపడుతుంది. అయినప్పటికీ, నేటి చాలా పరికరాలు కాంతి వనరు, ఇది కళ్ళను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఈ ప్రభావం యొక్క ఫలితం కంప్యూటర్ దృష్టి సింద్రోమ్ లేదా కంప్యూటర్ దృష్టి నష్టం. నేడు, ఈ సమస్య ప్రపంచవ్యాప్తంగా ఆరు మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తోంది.కంప్యూటర్ స్క్రీన్ చూడకుండా ఉద్యోగ నిర్వహణ సాధ్యం కాదు. ఈ పరిస్థితిలో కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి మరియు మునుముందు వచ్చే సమస్యల నుండి రక్షణ అవసరం. నేటి వ్యాసం దీనిపై చాలా విలువైన సమాచారాన్ని అందిస్తుంది, మరియు దానిని అనుసరించడం ద్వారా మీరు కంటి భంగిమలను నివారించవచ్చు మరియు ప్రకృతి యొక్క ఈ విలువైన బహుమతిపై మీ కళ్ళను ఉంచవచ్చు.కంప్యూటర్ విజన్ సింద్రోమ్ అంటే ఏమిటి? పేరుకు తగ్గట్లుగా ప్రకాశించే ఏదైనా స్క్రీన్‌ను స్థిరంగా చూడటం ద్వారా ఎదురయ్యే మొత్తం ఇబ్బందుల ద్వారా ఈ పేరును సంగ్రహించవచ్చు.

# మారుతి బ్యూటీ.. వ్వాటే కలర్ఫుల్ లవ్



టాలీవుడ్ లో చిన్న సినిమాలతో పెద్ద హిట్స్ కొట్టే డైరెక్టర్ గా మారుతికి మంచి పేరు ఉందన్న విషయం తెలిసిందే. ఈ రోజుల్లో సినిమాతో కెరీర్ స్టార్ట్ చేసిన మారుతి.. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్ చిత్రం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి రాజా సాబ్ మూవీ ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. అయితే గతంలో పలు సూపర్ హిట్ సినిమాలకు మారుతి నిర్మాతగా వ్యవహరించారు. గత ఏడాది చిన్న మూవీగా విడుదలైన బేబీ సినిమా భారీ హిట్ అయిన విషయం తెలిసిందే. యూత్ ఆడియన్స్ ను ఎంతగానో ఆకట్టుకున్న బేబీ మూవీ.. నటీనటులు వైష్ణవి చైతన్య , విరాజ్ అశ్విన్ తోపాటు యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ సినిమా నిర్మాతల్లో డైరెక్టర్ మారుతి కూడా ఒకరు. హీరో ఇప్పుడు మారుతి నిర్మాతగా మరో ఇంట్రెస్టింగ్ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. బ్యూటీ పేరుతో తెరకెక్కనున్న ఈ సినిమా అఫీషియల్ అనౌన్స్మెంట్ రీసెంట్ గా వచ్చింది. రొమాంటిక్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ మూవీ కాన్సెప్ట్ పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా షూటింగ్ మే నెలలో ప్రారంభం కానుంది. ప్రస్తుతం బ్యూటీ మూవీ టైటిల్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పోస్టర్ లో ఇద్దరు ప్రేమికులు మేఘాలపై కూర్చున్నట్లు చూపించారు మేకర్స్. ఎదురుగా లవ్ సింబల్ షేప్ లో పెద్ద మేఘం ఉంది. కింద సముద్రం, పైన ఆకాశం.. మొత్తంగా పోస్టర్ అంతా రొమాంటిక్ గా కనిపిస్తోంది. సినిమాపై ఇంట్రెస్ట్ ను పెంచుతోంది. నెటిజన్లు.. మారుతికి ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. మరో బేబీ లాంటి హిట్ కొట్టాలని ఆశిస్తున్నారు. బేబీ జోనర్ లోనే బ్యూటీ కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. బ్యూటీ సినిమాతో బాల సుబ్రహ్మణ్యం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అంకిత్ కొయ్య, విశాఖ ధీమాన్ ఈ రొమాంటిక్ ఎంటర్టైనర్ లో హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. కొంతమంది యువ నిర్మాతలతో కలిసి మారుతి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. బేబీ ఫేమ్ విజయ్ బుల్గేనిన్ ఈ సినిమాకు సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. మరి బ్యూటీ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి హిట్ కొడుతుందో చూడాలి.

# రూ. 18.5 కోట్లు.. ఆ 'కెప్టెన్'కు తుదిజట్టులో ఉండే అర్హత కూడా లేదు: సెహ్వాగ్

పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ సామ్ కర్రన్ ఆట తీరుపై టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ విమర్శలు గుప్పించాడు. అతడికి అసలు తుదిజట్టులో ఉండే అర్హతే లేదంటూ మండిపడ్డాడు.బౌలర్‌గా లేదంటే బ్యాటర్‌గా.. ఏ రకంగానూ రాణించడం లేదని.. అలాంటి ఆటగాడితో జట్టుకు ఎలాంటి ఉపయోగం లేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు.కాగా ఐపీఎల్-2024 నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ 25 ఏళ్ల సామ్ కరన్‌ను రూ. 18.5 కోట్ల భారీ మొత్తానికి రిటైన్ చేసుకుంది. గతేడాది నామమాత్రపు ప్రదర్శన(276 పరుగులు, 10 వికెట్లు)కే పరిమితం అయినా.. అతడి నైపుణ్యాలపై నమ్మకంతో అట్టిపెట్టుకుంది.అయితే, ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపు తిప్పే సత్తా ఉన్నప్పటికీ ఈ ఇంగ్లండ్ ఆటగాడు తాజా ఎడిషన్‌లో స్థాయికి తగ్గట్లు రాణించలేకపోతున్నాడు. గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగ్గానే ఆడుతున్నా మ్యాచ్ విన్నర్ కాలేకపోతున్నాడు.ఇక గాయం కారణంగా శిఖర్ ధావన్ గత రెండు మ్యాచ్‌లకు దూరం కాగా సామ్ కరన్ అతడి స్థానంలో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. కానీ.. ఈ రెండు మ్యాచ్‌ల(ముంబై ఇండియన్స్, తాజాగా గుజరాత్ టైటాన్స్ చేతిలో)లోనూ పంజాబ్ ఓడిపోయింది.ఈ నేపథ్యంలో వీరేంద్ర సెహ్వాగ్ క్రిక్‌బజ్ షోలో మాట్లాడుతూ.." సామ్ కరన్‌ను బ్యాటింగ్ ఆల్‌రౌండర్ లేదంటే బౌలింగ్ ఆల్‌రౌండర్‌గానూ పరిగణించలేను. ఇలాంటి ఆటగాడు జట్టులో ఉండీ ఉపయోగం లేదు.కొంచెం బ్యాటింగ్.. కొంచెం బౌలింగ్.. ఎందుకు? బ్యాటింగ్‌తోనైనా.. బౌలింగ్‌తోనైనా మ్యాచ్‌ను గెలిపిస్తేనే కదా నీ ఆటకు విలువ. రెండూ లేనపుడు అలాంటి ఆటగాడితో జట్టుకు ఎలాంటి ప్రయోజనం ఉండదు" అని మండిపడ్డాడు.కాగా ఐపీఎల్-2024లో పేస్ ఆల్‌రౌండర్ సామ్ కరన్ ఇప్పటి వరకు 11 వికెట్లు తీయడంతో పాటు.. 152 పరుగులు చేశాడు. ఇక గుజరాత్ టైటాన్స్‌తో ఆదివారం నాటి మ్యాచ్‌లో సామ్ కరన్ ఆకట్టుకోలేకపోయాడు. కెప్టెన్, బ్యాటర్(19 బంతుల్లో 20)గానూ విఫలమయ్యాడు. రెండు ఓవర్ల బౌలింగ్‌లో 18 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ గుజరాత్ టైటాన్స్ చేతిలో మూడు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.



## ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి
ప్రజాసేవకై పివిఆర్ ట్రస్ట్
నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్) :- మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, పివిఆర్ ట్రస్టు ద్వారా మనకు, మన బిడ్డలకు బంగారు భవిష్యత్తును అభివృద్ధి దిశగా మార్చుకుందాం అన్నారు. ప్రచారంలో భాగంగా సునీత రెడ్డితో పాటు, మాసాయిపేట మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు పంబాల బిక్షపతి, నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పిటిసిలు, పంబాల రామచందర్, సూరారం నరసింహులు, శ్రీశైలం యాదవ్, షేక్ హుస్సేన్, సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి



మెదక్ /టేక్మాల్ శ్రీ ప్రస్థానం న్యూస్:- మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండలం నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన హన్మయి పేట మల్లేశం మా తండ్రులు 50సం, ల క్రితం ఆస్తులు పంచుకున్నారని పంచుకున్న భూమి నాకు వచ్చిన వాటలో నేను ఇళ్ళు కట్టుకున్నప్పుడు నా యింటి వెనకాల నుండి స్థలం విడిచిపెట్టి కట్టుకున్నానని కానీ ఇప్పుడు ఇంటి ముందు నుండి స్థలం కావాలని ట్రాక్టర్ (టీఎస్ 351425) నెంబర్ గల దానిని తీసుకవచ్చి నా యొక్క సొంత పొలంలోకి అక్రమంగా దారి చేస్తుండగా నేను మా అన్న గారు ఆపడానికి వెళ్లడంతో నన్ను మా అన్నని కొందరు వ్యక్తులు కలసి కొట్టారని ఇట్టి విషయం పై తేదీ: 08.02.2013 సం. లో గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడి చెప్పిన మాట ప్రకారం ఇద్దరి మధ్యల నుండి 10 ఫిట్లు దారికి ఇవ్వాలని ఒప్పందం చేయడం జరిగింది. కానీ పెద్దమనుషుల ఒప్పందం చేసిన కూడా పెద్దమనుషుల మాటలు వినకుండా వారికి ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారు. మేము ఆపడానికి వెళితే మాపై దాడి చేస్తున్నారు కావున వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయగరలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని కౌడిపల్లి ఎస్.ఐ. గారికి సూచనలు చేయటం జరిగింది. అలాగే మెదక్ పట్టణానికి చెందిన అనసూయ తనను తన అన్న వదిన కొడుకు కోడలు ఇంటి నుండి వెళ్లగొట్టినారని ఇలా ఎందుకు వెళ్ళకొట్టారు అని అడిగితే బూతు మాటలు తిడుతూ కొడుతున్నారని వారి వల్ల నాకు ప్రాణహాని ఉన్నదని కావున నాకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని మెదక్ పట్టణ సీ.ఐ. గారికి సూచనలు చేయటం జరిగింది.

## ఘనంగా బహదూర్ పల్లి లో విజయ గణపతి విగ్రహ ప్రతిష్టాపన....

శ్రీ ప్రస్థానం కుత్బుల్లాపూర్ ప్రతినిధి : విజయ గణపతి విగ్రహప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే కేపీ. వివేకానంద , కౌన్సిలర్ శంబీపూర్ కృష్ణ.. దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లిలోని వినాయక నగర్ లో నూతనంగా నిర్మించిన విజయ గణపతి దేవస్థానంలో విజయ గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ మరియు ఆలయ ధర్మకర్త సగ్గిడి సత్యనారాయణ, శంబిపూర్ కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మల్లేష్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, కాలనీవాసులు రవి నాయక్, షేక్ సద్దాం, సతీష్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతంతో పూరి గుడిసె దగ్ధం

ఎంపీ అభ్యర్థి నీలం మధు 15వేల ఆర్థిక సాయం
కాంగ్రెస్ పార్టీ పిఎసిసి చైర్మన్ 5000వేల ఆర్థిక సాయం



నీలం మధు 15వేల రూపాయల ఆర్థిక సాయన్ని అందిస్తున్న గ్రామస్తులు



కాంగ్రెస్ పార్టీ పిఎసిసి చైర్మన్ రాజు యాదవ్ 5వేల ఆర్థిక సాయం అందజేత

నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్) :- విద్యుత్ఘాతం(షార్ట్ సర్క్యూట్)తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన నర్సాపూర్ మండలం తుజాల్పూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సాకలి నరసింహులు పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో పూర్తిగా దగ్ధమైంది తెలిపారు. దీంతో ఇంట్లో ఉన్న రూ. 50 వేల నగదు, వస్తు సామగ్రి, దుస్తులు మొత్తం కాలి బూడిదయ్యాయని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. ఎంపీ అభ్యర్థి నీల మధు ఆర్థిక సాయంవిషయంపై మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి సమాచారం అందించగా 15 వేల రూపాయల ఆర్థిక సాయన్ని (శనివారం)20 తేదీన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కలాలి అనిల్ గౌడ్, సీనియర్ నాయకుడు గాలి లక్ష్మీనారాయణ, యాదగిరి, ఆంజనేయులు చేతుల మీదుగా అందజేశారు.5000 రూపాయలు ఆర్థిక సాయంవిద్యుత్ఘాతం (షార్ట్ సర్క్యూట్) తో పూరి గుడిసె దగ్ధం కావడంతో (సోమవారం) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పిఎసిసి చైర్మన్ రాజు యాదవ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సాకలి నరసింహుల కుటుంబీకులకు అందజేశారు.

# మెదక్ ఎంపీగా వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం

బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి పై చేస్తున్న సోషల్ మీడియా గ్లోబల్ ప్రచారం ఎవరు నమ్మరాదు
కాంగ్రెస్ బిజెపి చిల్లర రాజకీయాలు హోరెత్తిస్తున్నాయి



మాజీ మంత్రి హరీష్ రావు నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్):- మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యరి వెంకటరామిరెడ్డి గెలుపు ఖాయమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం రాత్రి నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. విషయంపై హరీష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి పై బిజెపి చేస్తున్న సోషల్ మీడియా గ్లోబల్ ప్రచారం ఎవరు నమ్మొద్దని, బిజెపి, కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు హోరెత్తిస్తున్నాయని విమర్శించారు. వెంకట్రాంరెడ్డి కలెక్టర్ గా సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేయడంతో లక్షల ఎకరాల పంట పండిందని ప్రాజెక్టులతో నష్టపోయిన రైతులకు మంచి ప్యాకేజీ ఇవ్వడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ కూడా వచ్చిందని తెలిపారు. పండించిన పంట కొనని బీజేపీకి నూకలు చెల్లాయని, రైతులకు ఏమి చేయని బిజెపి ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని విమర్శించారు. నల్ల చట్టాలు తెచ్చి 700 మంది రైతులను బిజెపి బలిగోన్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మోడీ ఛరిష్మాను నమ్ముకున్న బిజెపి

12 సీట్లు గెలుస్తామన్న ధీమాలు రాష్ట్ర నేతలు
దక్షిణాదిలో తెలంగాణపై దృష్టి పెట్టిన అగ్రనాయకత్వం



హైదరాబాద్,ఏప్రిల్22: తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పది నుంచి 12 స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోంది. మోడీ ఛరిష్మాతో 12 సీట్లు సాధిస్తామని రాష్ట్ర బిజెపి నేతలు బలంగా నమ్ముతున్నారు. అన్నింటికీ నమో అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అగ్ర నేతలు తెలంగాణలో ప్రచారానికి ప్రధాన్యత ఇవ్వబోతున్నారు. ఈ మేరకు ఆయా స్థానాలు గెలిచేందుకు ఉన్న అవకాశాలు, అక్కడ అనుసరించాల్సిన వ్యూహాలపైనా రాష్ట్ర నాయకులకు పార్టీ అగ్రనాయకత్వం దిశా, నిర్ధేశం చేసింది. క్షేత్రస్థాయిలో తమకు సానుకూలంగా ఉన్న అంశాలను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు ముఖ్య నేతల ప్రచారం కూడా తోడైతే విజయం సాధించడం సులభమవు తుందన్న భావనను ఆ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. అందుకు అనుగుణంగానే ఆ పార్టీ అగ్ర నేతలు రాష్ట్ర పర్యటనకు క్యూ కడుతున్నారు. పార్టీ ప్రచారానికే కాకుండా ముఖ్య నేతలు నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కూడా కొందరు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు హాజరయ్యే అవకాశాలు ఉన్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఇప్పటికే తెలంగాణలోని కీలక నేతలు ఆయా నియోజకవర్గాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో కేంద్ర అగ్ర నాయకులు కూడా తెలంగాణలో ప్రచారానికి రానున్నారు. ముఖ్య నాయకుల ప్రచారంతో జోరు పెంచేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నెల 25న నామినేషన్ల దాఖలు గడవు ముగియనున్ననేపథ్యంలో పలువురు జాతీయ నేతలు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ప్రచారానికి వస్తున్నారు. ఈ నెల 25న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా వరంగల్‌తోపాటు మరో మూడు చోట్ల ఆయన ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశం కానున్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల పరిధిలో పార్టీ పరంగా నిర్వహిస్తున్న ప్రచారం, ప్రజలకు చేరవయ్యేందుకు అమలు చేస్తున్న కార్యాచరణ, పోలింగ్ బూత్ స్థాయిల్లో జరుగుతున్న కృషి, ఎన్నికలకు సంబంధించిన ఇతర అంశాలను ఆయన రాష్ట్ర ముఖ్య నేతలతో ఆయన సమీక్షించనున్నారు. ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడించారు. అమిత్ షాతోపాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ కూడా ఆది, పార్టీ ఎన్నిలకు సిద్ధమవుతున్న తీరు, క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న ప్రచారంపై ఆయన సమీక్షించనున్నట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలోని పలు పార్లమెంట్ స్థానాల పరిధిలో ప్రచారాన్ని నిర్వహించేందుకు ప్రధాని మోదీ కూడా రానున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. ఈ నెలాఖరులో గానీ, మే మొదటి వారంలోగానీ పర్యటనకు రానున్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని మోదీ ఇప్పటికే ఒకసారి ప్రచారానికి వచ్చారు. మలి విడత ప్రచారానికి రానున్న ప్రధాని మోదీ మూడు నాలుగు సభలతోపాటు రోడ్ షోల్లో పాల్గొంటారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రధాని పాల్గొననున్న సభలు, రోడ్ షోలకు సంబంధించిన వివరాలను పార్టీ నాయకత్వం ఖరారు చేయాల్సి ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా ఈ నెలాఖరు లేదా మే పదో తేదీలోగా రాష్ట్రానికి వస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# జలాశయాల్లో పుష్కలంగా నీరు...

హైదరాబాద్, ఏప్రిల్ 22, హైదరాబాద్ మహానగరానికి వేసవి నీటి కష్టాలు గట్టెక్కించేందుకు జలమండలి శ్రీకారం చుట్టింది. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు జలాశయాల్లో పుష్కలంగా నీరుందని, హైదరాబాద్ మహా నగర తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా తాగునీరు అందించడానికి జలమండలి సిద్ధంగా ఉందన్నారు. నీటి వినియోగదారులందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎండీ విజ్ఞప్తి చేశారు.ఇదిలావుంటే, నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 508 అడుగులకు చేరింది. నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో.. ఈ ప్రభావం హైదరాబాద్ తాగునీటి మీద పడకుండా. ఉండేందుకు ఏడేళ్ల తర్వాత అత్యవసర పంపింగ్ ప్రారంభించారు. చివరి సారిగా 2017 లో పంపింగ్ చేశారు. సాగర్ జలాశయంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు నుంచి పుట్టగండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని లిఫ్ట్ చేసి, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నీటిని సేకరిస్తున్నారు. అక్కడ నీటిని శుద్ధి చేసి.. వాటిని హైదరాబాద్ కు తరలిస్తున్నారు.అందుకోసం నాగార్జున సాగర్ జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్ మొదలుపెట్టింది. 10 పంపులను ఉన్నతాధికారుల సమక్షంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. నాగార్జున సాగర్ లో నగర తాగునీటి అవసరాల దృష్ట్యా ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించినట్లు ఎండి తెలిపారు. అవసరమైతే, రెండో దశ అత్యవసర పంపింగ్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. నీటిలో తేలియాడే సబ్ మెర్సిబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మే నెల 15 తేదీ నుంచి ఎల్లంపల్లి జలాశయంలో అత్యవసర పంపింగ్ ప్రారంభిస్తున్నట్లు వివరించారు.

## ఈ నెల 24 జరిగే రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ వెయ్యబోతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...





శ్రీ ప్రస్థానం మేడ్చల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ. ఈ నెల 24 జరిగే రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ వెయ్యబోతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నారు. కావున నామినేషన్ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాను. మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట్ సీఎంఆర్ కాన్వెంషన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి. ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు. కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ మహేందర్ రెడ్డి. మేయర్లు,వైస్ చైర్మన్లు,మున్సిపల్ చైర్మన్లు,మున్సిపల్ వైస్ చైర్మన్లు, జడ్పిటిసిలు,ఎంపీపీలు,కార్పొరేటర్లు,కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు,ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనజాతర సభ కు శామీర్ పేట్ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలతో మహమ్మద్ అబ్జల్ ఖాన్..




శ్రీ ప్రస్థానం మేడ్చల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : శామీర్ పేట అంతాయ పల్లి లో జరిగే సిఎం రేవంత్ రెడ్డి జనజాతర సభ కు శామీర్ పేట్ నుండి పెద్ద ఎత్తున నాయకులు తరలి వెల్లారు. కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మహ్మద్ అఫ్జల్ ఖాన్ ఈ జనజాతర సభ కు నాయకులు మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, శశికాంత్ యాదవ్, జూపల్లి వేణుగోపాల్, మహ్మద్ అజ్మత్, మహ్మద్ ఉబేద్ ల తో తరలి వెల్లారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు ఈ సారి రాష్ట్రం లో నే కాక యావత్తు భారత దేశం లో నే కాంగ్రెస్ పార్టీ గెలుపు సాదిస్తుందని అన్నారు. నాయకులు అహర్నిశలు కష్టపడి మల్కాజ్ గిరి ఎంపి స్థానానాకి పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డి ని అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

## పెద్దమ్మతల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత రెడ్డి

తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్):- కొల్చారం మండలం పోతాన్ శెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయవిగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముదిరాజ్ సంఘం సభ్యులు సునితారెడ్డినీ శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757